## అంగన్‌వాడీలో సామూహిక అక్షరాభ్యాసం


తొగర్రాయిలో సామూహిక అక్షరాభ్యాసం

కోదాడ రూరల్, జూన్19: మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్లలో గురువారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ.. గ్రామంలోని తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్‌వాడీ బడికి పంపించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆహారం, విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం చిన్నారులతో అక్షరాలను దిద్దించి బడిబాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీల్లో రాణించాలి


పోటీల్లో విద్యార్థులు

కోదాడ రూరల్, జూన్19: విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో రాణించాలని ఎంఈవో ఎండీ సలీంషరీఫ్ అన్నారు. గురువారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో రాష్ట్ర క్రీడా పాఠశాల ప్రవేశిక మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పోటీల్లో 30 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 23న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డబ్బా కొట్లను తొలగిస్తే ఆందోళన చేపడుతాం


మాట్లాడుతున్న చిరు వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు నయీం

కోదాడ, జూన్ 19 : గత 40 ఏళ్లుగా మున్సిపాలిటీ పక్కన చిరు వ్యాపారులు ఏర్పాటుచేసుకున్న డబ్బా కొట్లను మున్సిపాలిటీ అధికారులు బలవంతంగా తొలగించాలని చూస్తే ఆందోళన చేపడతామని అఖిల పక్ష నాయకులు తీవ్రంగా హెచ్చరించారు. గురువారం స్థానిక పట్టణంలో నిర్వహించిన సమావేశాల్లో వారు మాట్లాడారు. ఇప్పటికే డబ్బా కొట్లను తొలగించరాదని హైకోర్టు నుంచి ఆదేశాలు జారీ అయ్యాయని గుర్తు చేశారు. గత కొంతకాలంగా వ్యాపారులు మున్సిపాలిటీకి పనులు కూడా చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు నయీమ్, కృష్ణయ్య, శ్రీనివాసరావు, ముస్తఫా, వేలాద్రి, శ్రీను, సుందర్‌రావు, అబ్దుల్ రహీం, గోపాలకృష్ణ, ఆరీఫ్, పుల్లయ్య, చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ


నూతనకల్, జూన్ 19: మండల పరిధిలోని పెదినిమిల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బెల్టు, టై, నోట్ పుస్తకాలను పాఠశాల ఉపాధ్యాయురాలు నీరజ అందజేశారు. ఈ మేరకు తన సొంత ఖర్చులతో గురువారం 45 మంది విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు మించి ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివయ్య, ఉపాధ్యాయులు రజిత, చంద్రశేఖర్‌రెడ్డి, సీఆర్పీ రవీంద్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య


విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ జనార్దన్

మఠంపల్లి, జూన్ 19: ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ డి.జనార్దన్ అన్నారు. గురువారం మండలంలోని చౌటపల్లి, అల్లీపురం, వర్దాపురం, మఠంపల్లి ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంఈవో వెంకటాచారి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రుచికరమైన భోజనం అందించాలి


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న సెక్టోరియల్ అధికారి రాంబాబు

ఆత్మకూర్.ఎస్, జూన్ 19: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం రుచికరంగా అందించాలని సెక్టోరియల్ అధికారి రాంబాబు అన్నారు. గురువారం మండల పరిధిలోని కోటపహాడ్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కిష్టయ్య, ఉపాధ్యాయులు పుల్లయ్య, రమాకాంత్ పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలి

హుజూర్‌నగర్, జూన్ 19: ప్రైవేట్ విద్యా సంస్థల్లో ప్రభుత్వ నిబంధనలు లోబడి పనిచేయాలని డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పలు పాఠశాలలకు వినతి పత్రం అందజేశారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాలన్నారు. అధిక ఫీజులు వసూళ్లను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్, నాయకులు వీరబాబు, అనిల్, శంకర్, గోపి, రాము పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ: 9182777625, 9182777635 | | దేవరకొండ: 9182777635 |
| హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638 |
| మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638 |

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### యోగా గురువు మెట్టు వేణుగోపాల్ రెడ్డి


నేరేడుచర్లలో యోగా చేస్తున్న యోగా గురువు వేణుగోపాల్ రెడ్డి

నేరేడుచర్ల, జూన్ 19: యోగాతో సంపూర్ణ ఆరోగ్యమని యోగా గురువు మెట్టు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ ఆవరణలో యోగా శారీరక వ్యాయామంపై శిక్షణ ఇచ్చారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సరస్వతి విద్యా మందిర్ ఆవరణలో ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు సామూహిక యోగా ఉంటుందన్నారు.

### విజయవంతం చేయండి

కోదాడ, జూన్ 19: కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ నీల సత్యనారాయణ ప్రోగ్రాం కన్వీనర్ ఇరుకుల్ల చెన్నకేశవరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి యోగా గురువు ప్రతాప్ మహారాజ్, అంతర్జాతీయ బ్రీతింగ్ కోచ్ జెల్ల బద్రీనాథ్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### యోగాతో మానసిక ప్రశాంతత

అర్వపల్లి, జూన్ 19: యోగాతో మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యం లభిస్తుందని మండల వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ అన్నారు. గురువారం అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన యోగా సాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా డే నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి బిచ్చునాయక్, సూపర్‌వైజర్ లలిత, నర్సింగ్ ఆఫీసర్, సునీత, నర్సింగ్ ఆఫీసర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

### యోగాతో మానసిక ఆరోగ్యం

హుజూర్‌నగర్ రూరల్, జూన్ 19: యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం సాధ్యమని ఆయుష్ యోగ శిక్షకులు రామాంజిరెడ్డి, రామారావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు యోగా శిక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లింగగిరి మెడికల్ ఆఫీసర్ వేణుగోపాల్‌నాయక్, హెల్త్ ఆఫీసర్ పద్మ, సిబ్బంది నూర్జహాన్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ తదితరులున్నారు.

## రూ.11లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం


కేసుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేటటౌన్, జూన్ 19: తాళాలు వేసిన ఇండ్లల్లో ఆభరణాలు అపహరించడంతో పాటు ఒంటరిగా మహిళలను టార్గెట్ చేసి చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న నలుగురు దొంగలను అరెస్టు చేశారు. ఈ మేరకు వారి నుంచి రూ 11 లక్షల విలువైన 8తులాల బంగారం, 250గ్రాముల వెండి, రూ 2.20లక్షల విలువైన బైక్, మూడు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసులకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. హుజూర్‌నగర్‌కు చెందిన ఇటికాల ఫణిచంద్, కోదాడకు చెందిన చేకూరి నాగేంద్రబాబు, మరో ఇద్దరు మైనర్ బాలురు కలిసి గత నెలలో కోదాడ పట్టణంలో ఒంటరిగా ఉన్న మహిళ నుంచి చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డారు. అలాగే రెండు కేటీఎం బైక్‌లు చేసినట్లు గుర్తించారు. కేసును ఛేదించిన కోదాడ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, ఎస్ఐ సుధీర్‌కుమార్, ఏఎస్ఐ హనుమాన్‌లను అభినందించారు.

## డయేరియాపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి స్రవంతి

పెన్‌పహాడ్, జూన్ 19: ప్రతి ఒక్కరూ డయేరియా పై అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. గురువారం డయేరియా నీళ్ల విరోచనాలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాలునాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్రావు, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్‌నాయక్, నాగరాజు, సూపర్‌వైజర్ ఆనిఫా, సైదులు, రాజు ఉన్నారు.

### డయేరియాపై అవగాహన..

చివ్వెంల, జూన్ 19: డయేరియాపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ తిరుపతి ప్రకాశ్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయేరియాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ భవాని, ఎంపీడీఓ సంతోష్‌కుమార్, సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ కమల, ఎంపీఓ దయాకర్ పాల్గొన్నారు.

## 'ఆయిల్ పాం' సాగుతో మరింత ఆదాయం

### జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి నాగయ్య


పిన్నాయిపాలెంలో ఆయిల్ పాం మొక్క నాటుతున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నాగయ్య

సూర్యాపేట రూరల్, జూన్ 19: ఆయిల్ పాం తోటలను సాగు చేసి మరింత ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి తీగల నాగయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని పిన్నాయిపాలెం గ్రామంలో మాదగోని రమేష్ వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా ఆయిల్ పాం సాగు చేపడుతున్నారు. ఈ సందర్భంగా మేఘ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఆయిల్ పాం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పతంజలి కంపెనీ అధికారులు యాదగిరి, హరీష్, శశికుమార్, ఫీల్డ్ అధికారి వెంకట్, సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాశయ్య, సుధాకర్, మోహన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల బస్సును అడ్డుకున్న గ్రామస్తులు


ప్రైవేట్ పాఠశాల బస్సును అడ్డుకున్న గ్రామస్తులు

ఆత్మకూర్.ఎస్, జూన్ 19: మండల పరిధిలోని ఏపూరు నుంచి సూర్యాపేటలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలకు పిల్లలను బస్సులో తీసుకొని వెళ్తుండగా గురువారం ఉదయం గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామంలో మాయ మాటలు చెప్పి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రైవేట్ పాఠశాలల బస్సులు గ్రామానికి రావొద్దన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను పిలిపించి తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించాలని అడిగారు.

### పెరిగిన ఫీజులను నియంత్రించాలి

గరిడేపల్లి, జూన్ 19: ఎలాంటి అనుమతులు లేకుండా ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వసూళ్లు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించాలని నియోజకవర్గ గిరిజనశక్తి అధ్యక్షుడు గుగులోతు అంజనాయక్ అన్నారు.

## విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం


విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేస్తున్న దాతలు

సూర్యాపేటఅర్బన్, జూన్ 19: ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1975 పూర్వ విద్యార్థులు గోల్డెన్ బాయ్స్ ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందజేశారు. మొదటి ర్యాంకు సాధించిన మహాలక్ష్మికి రూ లక్ష, రెండో ర్యాంకు సాధించిన సిరిప్రియకు రూ.50వేలను నంద్యాల రవీందర్‌రెడ్డి, మూడో ర్యాంకు సాధించిన కోమలికి రూ .20వేల నగదును కొప్పుల రవీందర్‌రెడ్డి తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు కోటేశ్వర్‌రావు, నర్సింహారావు, శ్యాంప్రసాద్, చారి, లక్ష్మయ్య, వెంకన్న, సత్యనారాయణ, మల్లికార్జున్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ


పుస్తకాలు పంపిణీ చేస్తున్న గ్రంథాలయ చైర్మన్ రామారావు, మాజీ సర్పంచ్ ఎర్నేని

కోదాడ, జూన్ 19: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేయడం హర్షణీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అభినయ్, కోదాడ మాజీ సర్పంచ్ వెంకటరత్నంబాబు అన్నారు. గురువారం పట్టణంలోని 15వ వార్డులో మండల పరిషత్ పాఠశాలలో చదువుకునే 75 మంది పేద విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు అజీమ్ ఆధ్వర్యంలో బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాబు, అభినయ్, షేక్ బాజాన్, షాబుద్దీన్, షఫీ, హెచ్ఎం భూపాల్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ విజయ్ పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం

కోదాడ, జూన్ 19: పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గురువారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సజ్జ సూర్యనారాయణ నాలుగో వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పేదలకు అన్నదానం నిర్వహించడం అభినందనీయమని మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమబాబు అన్నారు. గత నాలుగేళ్లుగా వారి తండ్రి పేరిట సజ్జ త్రివేది, హేమావతి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నతేష్‌కుమార్, సరోజిని, మోహన్‌రావు, నాగమణి, ధనమూర్తి పాల్గొన్నారు.

## వైభవంగా నృసింహుడి కల్యాణం

మఠంపల్లి, జూన్ 19: మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో నృసింహుడికి నిత్యకల్యాణాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని పట్టువస్త్రాలతో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలి

సూర్యాపేటటౌన్, జూన్ 19: ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం వన్‌టౌన్ కార్యదర్శి వి.సాయికుమార్ అన్నారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వన్‌టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా విద్యాధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు పుల్లయ్య, లింగయ్య, సత్యం, మల్లేష్, ఎర్రయ్య, శశిరేఖ, జయమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

సూర్యాపేటటౌన్, జూన్ 19: ప్రజలకు ఇబ్బందులు లేకుండా మున్సిపాలిటీలో వేగవంతమైన చర్యలు చేపడుతున్నట్లు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం పట్టణంలోని 17వ వార్డులో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ కిరణ్, డీఈ సత్యారావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, టీఎంసీ శ్వేత, వార్డు అధికారి నాగార్జున, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, మాజీ కౌన్సిలర్ శ్రీను తదితరులు ఉన్నారు.

## ఊరచెరువు పరిశీలన

హుజూర్‌నగర్, జూన్19: పట్టణంలోని ఊరచెరువు ఆక్రమణ గురి కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఆక్రమణ గురవుతున్న ఊరచెరువును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ములపల్లి రాంబాబు, వెంకీ, నరసింహారావు, సీతయ్య పాల్గొన్నారు.

## 'రత్నవరం'లో బడిబాట

నడిగూడెం, జూన్19: మండల పరిధిలోని రత్నవరం గ్రామంలో గతేడాది మూసివేసిన ఎంపీపీఎస్ బీసీ కాలనీ పాఠశాలలను తెల్లబెల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలోని విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను పంపించాలని కోరారు. చదువు నేర్పించే బాధ్యత మాదని భరోసా ఇచ్చి తల్లిదండ్రులను ఒప్పించారు. ఆమె వెంట సీఆర్పీ నందిగామ రామారావు, శ్రీనివాసరావు, రమాదేవి, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాల ఏర్పాటుకు కృషి

గరిడేపల్లి, జూన్ 19: ప్రతీ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాల ఏర్పాటుకు కృషి చేయాలని సర్దార్ సర్వాయి పాపన్నసేన జిల్లా అధ్యక్షుడు అనంతు గురవయ్యగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. పాపన్న ఆశయాలు, చరిత్ర గౌడ కులస్తులందరికీ తెలిసేలా భవిష్యత్ కార్యచరణ ఉండాలన్నారు. త్వరలో మండల, గ్రామ, జిల్లా కమిటీలను ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు నర్సింగ్ అంజయ్యగౌడ్, కుక్కడపు వెంకటేశ్వర్లుగౌడ్, చిత్తలూరి సోమయ్య, నర్సింగ్ నాగ సైదులు, వీరప్రసాద్, జనలిగల శ్రీనివాస్, వెంకన్న, బాలకృష్ణగౌడ్ తదితరులున్నారు.

## 'భూ భారతి' రెవెన్యూ సదస్సుకు 1,900 దరఖాస్తులు

నేరేడుచర్ల, జూన్ 19: మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదుస్సుకు గురువారం 1,900 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ సురిగి సైదులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఈ నెల 3 నుంచి 18 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించిందన్నారు. సాదాబైనామా, సర్వే నెంబర్ల తారుమారుపై ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చాయన్నారు. అత్యధికంగా దిర్శించర్ల రెవెన్యూ పరిధిలో 461, అతి తక్కువగా జానల్‌దిన్న పరిధిలో 13 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. బోడల్‌దిన్నలో 15, యల్లారం 15, దాచారం 31, ఫత్తేపురం 109, మేడారం 149, చిల్లేపల్లి 105, కల్వలదిన్న 13, సోమారం 318, కల్లూరు 385, నేరేడుచర్లల్లో 175 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ దరఖాస్తులను ఆగస్టు 14లోగా పరిశీలించి పరిష్కరించనున్నట్లు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతీ ఇంటికి చేరవేయాలి

గరిడేపల్లి, జూన్ 19: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతీ ఇంటికి చేరవేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీజేపీ సంకల్పసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బ భాగ్యరెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అంజయ్య, కృష్ణయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, సోమయ్య, రాజు, వీరప్రసాద్, గురవయ్య, సైదులు, సత్యం, రాధాకృష్ణ తదితరులున్నారు.

## విద్యార్థులకు క్రీడా పోటీలు


విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూర్.ఎస్, జూన్ 19: రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్, ఆదిలబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థులకు గురువారం పోటీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎంపికల పోటీలు నిర్వహించినట్లు ఎంఈవో దారాసింగ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 25న జిల్లా స్థాయి ఎంపిక పోటీలు, ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీల్లో ఎంపికైన విద్యార్థులకు అడ్మిషన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రావణ్‌కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనజ, వ్యాయామ ఉపాధ్యాయులు రవి, లింగయ్య, ధనమూర్తి, శ్రీదేవి, వసంత, హెలెన్కుమారి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడిగా కాపుగల్లు వాసి

కోదాడ రూరల్, జూన్19: మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ వాసి ముత్తవరపు వెంకటరమణ ఏఐసీటీఈ ఢిల్లీ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడిగా ఎంపికైనట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని ఆజాద్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే నేషనల్ ఫార్మసీ టీచర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఎంపికపై గ్రామానికి చెందిన డీసీసీబీ మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ తొండపు సతీష్, పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, విశ్రాంత హెచ్ఎం ముత్తవరపు రామారావు, హనుమంతరావు హర్షం వ్యక్తం చేశారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య


మాట్లాడుతున్న తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, జూన్ 19: త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలకు బీఆర్ఎస్ నాయకులు సిద్ధంగా ఉండాలని పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు ఓటు వేసేందుకు ఆసక్తిగా లేరని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చిందని, ఇప్పటికీ హామీలను అమలు చేయాలేదన్నారు. అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సమన్వయంతో పనిచేసి అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగాని రాములు గౌడ్, మండల నాయకులు తెడ్డు హరిబాబు, చింతకుంట్ల మనోజ్, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, శంకర్‌నాయక్, శ్రీను, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

## ఘనంగా పుస్తక పఠన దినోత్సవం


పాఠశాలలో పుస్తక పఠన దినోత్సవంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

నేరేడుచర్ల, జూన్ 19: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రపంచ పుస్తక పఠన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల గ్రంథాలయ పుస్తకాలను ప్రదర్శించి పఠనాశక్తి కలిగే విధంగా వివిధ పుస్తకాలను పరిచయం చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మధు మాట్లాడుతూ.. విద్యార్థులు పుస్తకాలపై ఆసక్తి పెంపొందించుకొని జ్ఞానాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్ ఖాన్, జానకీరాములు, శౌరి వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నర్సింహరావు, నాగమని, భానుమతి, జానయ్య, వెంకటరెడ్డి, యాదగిరి, రామ్మూర్తి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, సరస్వతి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించాలి

మునగాల, జూన్ 19: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీస్ రాష్ట్ర నాయకుడు వడ్డేపల్లి కోటేష్ కోరారు. గురువారం మండల పరిధిలోని వెంకట్రామాపురం, నేలమర్రి గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. జులై 7న వాడవాడలా ఎమ్మార్పీఎస్ జెండాలను ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, పాతకొట్ల నాగరాజు, నాగయ్య, సైదులు, వీరబాబు, లింగయ్య, శ్రీకాంత్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ

సూర్యాపేటటౌన్, జూన్ 19: యాదవ సామాజికవర్గానికి క్యాబినెట్‌లో చోటు కల్పించకుండా యాదవుల ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ పార్టీ దెబ్బతీసిందని బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి లొడంగి గోవర్ధన్ అన్నారు. ఈ నెల 30న హైదరాబాద్ ధర్నాచౌక్ వద్ద యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే యాదవుల ఆత్మగౌరవసభను విజయవంతం చేయాలన్నారు. అనంతరం ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ అధ్యక్షుడు ఖష్ణ, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి తూము వెంకన్న, జాతీయ యాదవ హక్కుల జిల్లా అధ్యక్షులు తగుళ్ళ జనార్ధన్, గొడ్డెటి సైదులు, సుంకరబోయిన వెంకన్న, బడుగుల నాగార్జున పాల్గొన్నారు.

## సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేటటౌన్, జూన్ 19: విదేశాల్లో ఉన్నత చదువుల నిమిత్తం సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం ద్వారా పోస్టు గ్రాడ్యుయేట్, డాక్టోరల్ స్టడీస్ కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జగదీశ్వర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 1 జనవరి 2025 నుంచి 30జూన్ 2025 మధ్య కాలంలో అడ్మిషన్ తీసుకున్న అర్హత గల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తు, దువపత్రాలు జిల్లా మైనార్టీ సంక్షేమ3అధికారి సూర్యాపేట కార్యాలయంలో సమర్పించాలన్నారు. వివరాలకు నెంబర్. 9492611057కు సంప్రదించాలన్నారు. అలాగే జిల్లా పరిధిలోని ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవెలబుల్ పథకం కింద 2025-26 విద్యా సంవత్సరానికి 1వ తరగతి డే స్కాలర్ 5వ తరగతి రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించేందుకు సంబంధించిన బెస్ట్ అవలబుల్ పథకం డ్రా ఈ నెల 24న తీయనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి ఒక ప్రకటనలో తెలిపారు.